www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 10 ఏప్రిల్ 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పౌష్టికాహారంతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి - ఆలమూరు

పౌష్టికాహారంతో వివిధ వ్యాధులను దూరం చేయవచ్చునని సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. ఆమె ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం జొన్నాడ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించి, ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 22 వరకు పోషణ్ పక్వాడా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, అధికసంఖ్యలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆశాజనకంగా అరటి ధర

- టన్ను రూ.30 వేలకు కొనుగోలు
- ఎగువ రాష్ట్రాల్లో పెరిగిన డిమాండ్
- ఉమ్మడి జిల్లా నుంచి రోజూ 200 లారీల్లో ఇతర ప్రాంతాలకు ఎగుమతి



రావులపాలెంలో కళకళలాడుతున్న అరటి మార్కెట్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అరటి ధర ఆశాజనకంగా ఉంది. పెళ్లిళ్ల సీజన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలు రావడంతో పాటుగా ఎగువ రాష్ట్రాల్లో దిగుబడులు లేకపోవడంతో ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఉభయ గోదావరి జిల్లాల్లో అరటి తోటలకు ఒక్కసారిగా ధరలు పెరిగాయి. టన్ను రూ.18వేల నుంచి గరిష్ఠంగా రూ.30వేలకు చేరింది. స్థానిక మార్కెట్లలో అరటి గెల రూ.250 నుంచి రూ.450కి చేరింది. కొన్నిసార్లు గరిష్ఠంగా రూ.500 చొప్పున కొనుగోలు జరుగుతోంది. గత సీజన్‌లో టన్ను రూ.18వేల వేల నుంచి గరిష్ఠంగా రూ.24,000కు హోల్‌సేల్‌లో వ్యాపారులు కొనుగోలు చేశారు. మూడేళ్లలో అదే అత్యధికమని రైతులు సంతోషించారు. దేశంలో అత్యధికంగా అరటి సాగు జరిగే మహారాష్ట్రతో పాటు బీహార్, ఒడిశా, హైదరాబాద్, నిజామాబాద్, ముంబయి, రాయపూర్ తదితర ప్రాంతాల్లో అరటి దిగుబడులు లేకపోవడంతో రాష్ట్రంలోని అరటికి ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు చెబుతున్నారు.

తూర్పు, కోనసీమ జిల్లాల్లో విస్తారంగా సాగు

కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా అరటి సాగు జరుగుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లో అరటి సాగు అధికంగా జరుగుతోంది. వీటితో ఈ రెండు జిల్లాల్లో మరో 8 మండలాల్లో అక్కడక్కడా అరటి సాగు జరుగుతోంది. అధికారుల గణాంకాల ప్రకారం రెండు జిల్లాల్లో సుమారు 45,000 ఎకరాల్లో అరటి తోటలు సాగవుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులు 25 వేల మంది, వ్యాపారులు మరో 3 వేల మంది అరటిపంటపై ఆధారపడి జీవిస్తున్నారు. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కలకత్తా తదితర రాష్ట్రాలకు ప్రతి రోజూ 100 లారీల్లో ఎగుమతి చేస్తున్నారు. ప్రతి సీజన్‌లో సుమారు 150కి పైగా లారీలు, ఇతర వాహనాలలో అరటి ఎగుమతి చేసేవారు. రావులపాలెం, ఆత్రేయపురం అరటికి మంచి డిమాండ్ ఉంటోంది. సైజు, లావు, నాణ్యతతో పాటు రుచి, సువాసన కలిగి ఉంటాయి. ప్రధానంగా పచ్చ, కూర కర్పూరం, తెల్లచక్కెరకేళి, బుసావలి, ఎర్ర చక్కెరకేళి, తదితర రకాల అరటిని రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు సాగు ఖర్చు రూ.50 వేల నుంచి రూ.70 వేలు ఉంటుంది.

రోజూ 200 లారీల్లో ఎగుమతి

జిల్లాలోని మార్కెట్ల నుంచి రోజూ 200 లారీలు మాత్రమే ఎగుమతి జరుగుతున్నాయి. సాధారణంగా 100 నుంచి 150 లారీలలో ఎగుమతులు జరుగుతుంటాయి. జిల్లాలోని 45 వేల ఎకరాలకు గాను సుమారు 8 లక్షల టన్నుల అరటి దిగుబడి వస్తుందని అంచనా తెలుస్తోంది. కొన్నేళ్లుగా అరటిసాగుకు ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు. ఆకుపచ్చ తెగులు, అనంతరం వరదల ప్రభావంతో అరటి రైతు డీలాపడ్డారు. కొన్నేళ్లుగా అరటిసాగుకు ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు. నిల్వ చేసుకునే సౌకర్యాలు లేక అన్‌సీజన్‌లో తక్కువ ధరలకు విక్రయించక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. తాజాగా సీజన్‌లో భారీ డిమాండ్ నెలకొనడంతో ధరలు ఆకాశాన్ని చేరాయి. ప్రస్తుత ధరలు అరటి మార్కెట్లలో మరో నెలపాటు ఉండే అవకాశం వుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రతి కూల పరిస్థితుల్లోనూ రైతులను ఆదుకునేందుకు నిల్వ చేసుకునే సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విడి గెలలకూ పెరిగిన డిమాండ్

రావులపాలెం, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం మార్కెట్లలోనూ విడి గెలలకు డిమాండ్ పెరిగింది. ఒక అరటి గెల రూ.400 నుంచి రూ.500 చొప్పున కొనుగోలు జరుగుతున్నాయి. వ్యాపారికి కమిషన్ చెల్లించగా రైతులకు ఆశాజనకమైన ధర లభిస్తుంది. ఏడాదిలో ఒక నెల మాత్రమే డిమాండ్ ఉంటుంది. మిగిలిన సమయాల్లో తక్కువ ధరలకు విక్రయించక తప్పడం లేదు. ప్రభుత్వం అరటిని నిల్వ చేసుకునే సౌకర్యాలు కల్పించి రైతులను ఆదుకోవాలి.

- డి.సత్యనారాయణ తీపర్రు, పెరవలి మండలం.

అరటి ధరలు ఊరట నిస్తున్నాయి...

ఐదు ఎకరాల్లో కర్పూర రకం అరటి సాగు చేస్తున్నాను. గత పది రోజులుగా ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. టన్ను అరటి గరిష్ఠంగా టన్ను రూ.30,000 చొప్పున వ్యాపారులు తోటల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. మరో నెల రోజుల పాటు ఈ ధరలు ఉంటాయని అంచనా. గత కొంతకాలంగా నష్టాల్లో ఉన్న రైతులకు కొంత ఊరట లభించినట్లే.

- ఎం.జానకి, తీపర్రు, పెరవలి మండలం.

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



లబ్ధిదారులకు పవర్ టిల్లర్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి - పి గన్నవరం

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. రైతు నేస్తంలో భాగముగా పి.గన్నవరం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బుధవారం పి.గన్నవరం, అంబాజీపేట, మామిడికుదురు మండలాలకు సంబంధించి 11 మంది లబ్ధిదారులకు సబ్సిడీ పవర్ టిల్లర్లను ఎంఎల్ఎ పంపిణీ చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, మెకానికల్ పరికరాల వినియోగం పెరిగితే రైతుల ఆదాయం పెరుగుతుందనే ఉద్దేశ్యంతో సబ్సిడీపై పవర్ టిల్లర్‌లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి అధిక దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని హామీ ఇచ్చారు. ఈ తరహా మరిన్ని పథకాలను త్వరలో తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమము లోవ్యవసాయశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా సర్వ శిక్ష అభియాన్ సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల పరిధిలో పల్లంకుర్రు పంచాయతీ శివారు మొల్లేటి మొగ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడి బాటలో చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను బలోపేతం చేసి ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం విద్యా బోధన చేయాలని నిర్ణయించిందన్నారు. అనంతరం బడిబాట ర్యాలీని గ్రామ పుర వీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ నెల 21న గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్చుకుంటామని ప్రతిజ్ఞ చేయడం, 22న ప్రతీ ఇంటిని సందర్శించి పాఠశాలకు వచ్చే పిల్లల జాబితాను సిద్ధం చేయనున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎమ్.వెంకట రమణ, సిఆర్‌పిలు కొప్పిశెట్టి నాగ భూషణం, మంత్రి ప్రగడ శ్రీనివాస్, పాము రవి కుమార్, గిడ్డిశ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఎమ్‌వి.ప్రసాద్, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ సిబ్బంది, తల్లిదండ్రుల పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

రావులపాలెం టిడిపి కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. మండలంలోని చొప్పెల్లకు చెందిన కూటమి నాయకులు సుంకర శ్రీరాములు, నాగిరెడ్డి స్వామి, తదితరులు వాకింట్ ట్రాక్ నిర్మించాలని ఎంఎల్‌ఎకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చొప్పెల్లలో ప్రభుత్వ చెరువు(మహాలక్ష్మి చెరువు) ఉందన్నారు. ఆ చెరువు చుట్టూ ఉన్న గట్టును అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ను నిర్మించాలని అందులో ఎంఎల్‌ఎను కోరామన్నారు. ఎంఎల్‌ఎ స్పందించి, దీనిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



పాల్గొన్న ఎంపీ బోస్ తదితరులు

ఎంపీ నిధులతో డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం


పట్టణంలో 9వ వార్డ్ శాంతి నగర్ లో రూ 25 లక్షలతో నిర్మించే డ్రెయినేజీ పనులకు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శంకుస్థాపన చేశారు. ఎంపీ నిధులతో దీనిని నిర్మిస్తున్నామని బోస్ తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, వైస్ ఛైర్మన్ చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్ కేత శ్రీను, కమిషనర్, మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సిపిఐ శతవార్షికోత్సవాలు

ప్రజాశక్తి - రామచంద్రాపురం

పట్టణంలో సిపిఐ శత వార్షికోత్సవాలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు ప్రారంభించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టంలో పనిచేసిన కూలీలకు గడిచిన 8 వారాలు గా కూలి డబ్బులు చెల్లించక ప్రభుత్వం రూ.750 కోట్లు సొమ్ము బకాయి పడిందన్నారు. కూలీలకు డబ్బులు ఇవ్వక పోవ డంచాలా బాధాకరమన్నారు. సత్తి బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీ వేతనాల బకాయిలు చెల్లించాలన్నారు. పలువురునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'



సాయిరామ్‌లో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన



బహుమతులు అందుకున్న విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్ హై స్కూల్ నందు విజ్ఞానప్రదర్శన, ఎస్ఎల్‌సిలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన ప్రదర్వలో 100 ప్రాజెక్టులు ప్రదర్శించగా ఎస్ఎల్‌సి లో 150 మంది విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ శాటిలైట్స్‌ను, వ్యోమగాములు స్పేస్ లోకి తీసుకువెళ్లే రాకెట్ మోడల్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్, ఫైర్ ప్రొటెక్టర్, విండ్ మిల్, వాటర్ లెవెల్ అల్లారం, వర్కింగ్ ఆఫ్ కిడ్నీ, సోలార్ సిస్టం, స్కెలిటన్ సిస్టం, వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టం తదితర అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ లో కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహించడం వల్ల విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిశోధనలపై చిన్ననాటి నుంచి ఆసక్తి పెరుగుతుందన్నారు. అలాగే ఎస్ఎల్‌సిలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి కమ్యూనికేషన్, ప్రజెంటేషన్ నైపుణ్యాలను పెంచుతాయని అన్నారు. స్కూల్ క్యాంపస్ ఇంచార్జ్ బొమిడి నాగేంద్ర వర్మ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం ఇంటర్నేషనల్ లీడ్ ప్రోగ్రామ్ ను సాయిరామ్ విద్యానికేతన్‌లో ప్రవేశపెట్టామన్నారు. అలాగే ఈ సంవత్సరము నుంచి ఐఐటి ఫౌండేషన్ కోర్సును ప్రవేశపెడుతున్నామని తెలిపారు. లీడ్ అకడమిక్ కోఆర్డినేటర్ నాటి ధనరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సైన్స్ పై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు, ఈ సందర్భంగా లీడ్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ ఉదయ, లీడ్ అకాడమిక్ అడ్వైజర్ వర్మ మాట్లాడుతూ స్టేట్ లోనే సాయిరాం విద్యానికేతన్‌కు బెస్ట్ స్కూల్ అవార్డు రావడం పట్ల వారు అభినందిస్తూ విజేతలకు బహుమతులు అందించారు. ప్రజ్ఞా సాహితీ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు అద్భుతంగా ప్రదర్శన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నం, ఉపాధ్యాయులు బత్తుల శారద, ఎస్.భూలక్ష్మి దేవి, పి.ప్రశాంతి, ఎ.శిరీష, డి.వీరలక్ష్మి, ఎ.ప్రత్యూష, సిహెచ్.ఆకుల, లీడ్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ వర్మ రాజసాగి, ఉదయ్ గవర, కె.నాగజ్యోతి, డి.దుర్గా, ఎం.అమ్మాజీ, ఆర్.వినీత, జి.లక్ష్మీ దుర్గ, లక్ష్మీదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



కార్యక్రమంలో మడికి శ్రీరాములకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో స్థానిక ఎత్తు రోడ్ దగ్గర సుభాష్ లే అవుట్ లో బుధవారం నవుండ్రు వాడపల్లి అధ్యక్షతన జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, కోనసీమ జెఎసి ఛైర్మన్ బండారు రామ్మోహన్‌రావు, ఎపిసిసి మెంబర్ యార్ల గడ్డ రవీంద్ర మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దేశాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. బాబు జగ్జీవన్‌రామ్‌కి భారత రత్న అవార్డు ఇవ్వాలని సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల స్టేట్ ఎస్‌సి, ఎస్‌టి రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర హానరబుల్ ఛైర్మన్‌గా నియమితులైన మడికి శ్రీరాములును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు మంత్రి ప్రగడ వేణుగోపాల్, రాయుడు శ్రీరామచంద్ర మూర్తి, సంఘ సభ్యులు సబ్‌రిజిస్ట్రర్ రాయి రాంబాబు, మడికి సత్య నారాయణ, కపావరం, కవి యం.వెంకటేశ్వరరావు, సవరపు నానిబాబు, మంద లక్ష్మణరావు, మసేనురావు, ఆకుమర్తి రమేష్, సవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన దంతవైద్య శిబిరం నిర్వహణ కారక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం మెరుగైన వైద్య సేవల్లో భాగంగా కిమ్స్ దంత వైద్య బందం సహాయంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల అధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 10 మంది కిమ్స్ దంత వైద్య బందం కళాశాలలో ప్రతి విద్యార్థిని పరీక్షించి ఉచితంగా పేస్టులు బ్రష్ లు దంత వైద్య మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ సభ్యులు సందీప్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర రావు, కళాశాల విద్యాశాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కెవివి.బాపి రాజు తదితరులు పాల్గున్నారు.



పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

'నూకాంబిక'కు రూ.18.25 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబికా అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా గత మార్చి 28 నుంచి ఈ నెల ఏప్రిల్ 8 వరకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన 9 హుండీలను లెక్కించారు. దేవస్థానానికి రూ.18,25,424 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇఒ వీర్రాజు చౌదరి బుధవారం తెలిపారు. రామచంద్రపురం దేవాదాయ శాఖ తనిఖీదారులు బాలాజీ రామ్ ప్రసాద్ సమక్షంలో దేవస్థానం సేవ కమిటీ సభ్యులు గని వెంకట్రావు, దేవస్థానం మాజీ ఛైర్మన్ వైట్ల శేషుబాబు సహాయ సహకారాలతో పెద్దపళ్ల బ్రాంచ్ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది పర్యవేక్షణలో కమిటీ సభ్యులు లెక్కించారని తెలిపారు. అలాగే ఆలయ పునర్నిర్మాణ అభివద్ధి పనులు జరుగుతున్న సందర్భంగా యాత్రికులు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఇఒ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వివిధ సేవా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాణసంచా కాల్పుల్లో విస్ఫోటనం

- దెబ్బతిన్న కాలేజీలు, థియేటర్లు, వర్తక సంస్థలు.
- 15 మందికి స్వల్ప గాయాలు
- ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు



పేలుడు సంబంధించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో గల వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం రాత్రి జరిగిన బాణసంచా కాల్పుల ప్రమాదంలో విస్ఫోటనం సంభవించింది. రాత్రి 12 గంటల సమయంలో పరిసర ప్రాంతాల ప్రజలను ఈ సంఘటన భయాందోళనకు గురిచేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో తాపీమేస్త్రిల సంఘం ఆధ్వర్యంలోవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి 12 గంటలకు ద్రాక్షారామకు చెందిన శ్రీ ఆంజనేయ ఫైర్ వర్క్స్ దవులూరి శివ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఒకేసారి భారీ ఎత్తున విస్ఫోటనం సంబంధించి పేలుడు జరిగింది. దీంతో అర కిలోమీటర్ వరకు విధ్వంసం జరిగింది. ఇక్కడ గల కిషోర్, అన్నపూర్ణ థియేటర్లో సీలింగ్ లు ధ్వంసం కాగా, పక్కనే ఉన్న వికాస్ కళాశాల, ఫర్నీచర్, కంప్యూటర్లు, బస్సులు ధ్వంసం అయ్యాయి. వీటితోపాటు పలు వాణిజ్య భవనాలు, ఇల్లు దెబ్బతున్నాయి. అర్ధరాత్రి సంభవించిన ఈ సంఘటన భూకంపం సంభవించింది అనే విధంగా ఉందని స్థానికులు భయాందోళనలతో ఇళ్ల బయటకు పరుగులు తీశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు తాపీ మేస్త్రిల సంఘం నాయకుల పైన బాణసంచా తయారీదారుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ

బాణసంచా పేలుడుతో దెబ్బతిన్న పరిసర ప్రాంతాలను రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల బుధవారం పరిశీలించారు. సంఘటనకు బాధ్యులు వివరాలు, సంఘటనలో నష్టపోయిన ఆస్తులు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.18 లక్షల పైగా ఆస్తి నష్టం సంభవించిందని అంచనా వేశారు. బాణ సంచా పేలుడుకు కారణమైన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఆర్‌డిఒకు వివరించారు.

దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించిన పిల్లి సూర్యప్రకాష్

బాణ సంచ కాల్పుల్లో జరిగిన సంఘటన ప్రాంతం వైసిపి నాయకులు పిల్లి సూర్యప్రకాష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పూర్తిగా దెబ్బతిన్న వికాస్ కళాశాలను ఆయన పరిశీలించి కళాశాల యజమాని వి.వాసంశెట్టి రమణ తో ఆయన మాట్లాడారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కపిలేశ్వరపురం జడ్‌పి ఉన్నత పాఠశాల 1975-76 బ్యాచ్ విద్యార్థులు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మండల కేంద్రమైన కపిలేశ్వరపురం సర్వారాయ జడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జరిగింది. పాఠశాలలో 1975- 76 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ంతా తమ తమ కుటుంబాలతో పాఠశాల ప్రాంగణం లోనికి చేరుకొని సందడి చేశారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు ఎక్కడెక్కడ స్థిరపడింది, ఏ స్థాయిలో ఉన్నది, అడిగి తెలుసుక ున్నారు. పిల్లలకేరింతలతో పాఠశాల ప్రాంగణమంతా మార్మోగింది. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో వైఖానస ఆగమ పండితులు, 95 ఏళ్లు పూర్తి కావస్తున్న పెద్దింశెట్టి నరసింహాచార్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ హోదాలల్లో, వివిధ స్థాయిలో రిటైర్ అయ్యి, పలు ప్రాంతాల్లో స్థిరపడి, 50 ఏళ్లకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.



ఎన్నికైన కమిటీ సభ్యులు

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి - రాజోలు

శివకోటి గ్రామంలో శివకోటి షెడ్యూల్ కులాల 17 సంఘాల సమైక్య సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శివకోటి సర్పంచ్ నక్కా రామారావు మాట్లాడుతూ షెడ్యూలు కులాల ఐక్యత కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజలలో ఐక్యతగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. ఈనెల 14 అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు. శివకోటి షెడ్యూల్ కులాల 17 సంఘాల సమైక్య సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఉండ్రు శ్రీనివాస్, కోన సుదర్శన రావు, కోశాధికారిగా నల్లి శ్రీనువాస్, ఉపాధ్యక్షులు చింతా శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాపాక దొరబాబును ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని గ్రామ సర్పంచ్ నక్కా రామారావు, ఎంపిటిసి సభ్యులు ఉండ్రు సూర్యారావు, బొడ్డు కృష్ణారావు, నల్లి వెంకటేశ్వరరావు, రావి విజయ్, కోన పరమేష్, గెడ్డం ధర్మరావు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధికి సత్కారం



వంటెద్దు బాబీని సత్కరిస్తున్న డిసిసి అధ్యక్షుడు చిట్టిబాబు

ప్రజాశక్తి -మామిడికుదురు

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఆన్ రికగ్నైజ్డ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గా వంటెద్దు బాబి నియమితులయ్యారు. బుధవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ను నగరం లో పార్టీ కార్యాలయములో బాబి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు చిట్టిబాబు బాబీకి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు . అనంతరం చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కొత్తవారిని పార్టీలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ మాజీ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్



అమలాపురంలో అంగన్వాడీకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఫుడ్‌కమిషన్ సభ్యులు

ప్రజాశక్తి - అమలాపురం

అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం చిన్నారులకు, విద్యార్థులకు భోజనం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ అన్నారు. బుధవారం అమలాపురం, అల్లవరం మండలాలలో మూడు అంగన్వాడీ కేంద్రాలు, ఒక ప్రాథమిక ఒక ఉన్నత పాఠశాల ఒక చౌక ధరల దుకాణాల నిర్వహణ తీరుపై తనిఖీలు నిర్వహించారు. కామనగరువు అంగన్వాడీ కేంద్రం నిర్వహణ తీరు అధ్వాన్నంగా ఉందని ఇన్చార్జి లేని కేంద్రం తాళాలు పక్కింటి వారికి ఇచ్చి వెళ్లడంతో అక్కడ నిత్యావసర వస్తువులు పూర్తిగా పాడై పోయాయని సభ్యులు కృష్ణ కిరణ్ ఆక్షేపించారు. అంగన్వాడీ నిర్వహణ తీరును పూర్తిగా మెరుగుపర చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన బియ్యం లెక్కలు పొంతనలేదని, మెనూ పూర్తిగా పాటించడం లేదని పిల్లలకు సరిపడా ఆహార పదార్థాలు తయారు చేయలేదని పరిస్థితి తీవ్రంగా ఉన్నదని ఆయన గుర్తించారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అల్లవరం కె.పెదపూడి గ్రామాలలోని చౌక ధర దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. రెండు చోట్ల నిర్వహణ తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన చోట్ల కేంద్రాల నిర్వహణ తీరు లో చిన్న చిన్న లోపాలను గుర్తించి సరిదిద్దాలని ఆదేశించామన్నారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సంపూర్ణంగా అందించే దిశగా అంగన్వాడీ కేంద్రా లు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అంగన్వాడీలు ఒక భాగమన్నారు. మెనూ ప్రకారం ఏ రోజుకు ఆ రోజు తాజాగా పోషక ఆహార పదార్థాలను వండి వడ్డించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు పోషకాహారం, ఆరోగ్య సేవలు, టీకాలు సకాలం లో అందించా లన్నారు. పూర్వపు ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు, టీకాల తో పాటుగా పిల్లలకు, గర్భిణులకు పోషకాహారం అందించి ఆరోగ్య కర సమాజ స్థాపనకు పాటుపడాలన్నారు. దేశ అభివృద్ధి సూచికలలో ఆరోగ్య పోషణ అనేది ఒక ముఖ్యమైన అంశంగా ఉందన్నారు. పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటి కప్పుడు పరిశీలించాల న్నారు. చిన్నారులందరికీ బాలామృ తంతో పాటు మంచి పౌష్టిక హారం అందజేసి వారి ఎదుగు దలకు ఎత్తు బరువులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. రోజువారీగా మెనూ చార్ట్ లను ప్రదర్శించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజన ఏర్పా ట్లను ఆయన పరిశీలించి భోజనాన్ని ఆరగించి రుచి నాణ్యతను పరిశీలించారు. చౌక ధరల దుకాణం లో స్టాక్ పాయింట్ బ్యా లెన్స్ షీట్లను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం అందజేస్తున్న అనుబంధ ఆహారంతో పాటుగా సొంత భవనాల్లో నడిచే అంగన్వాడీ కేంద్రాల్లో పెరటి తోటలు పెంపకంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు పండించిన ఉత్పత్తుల రక్తహీనతతో బాధపడు తున్న వారికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ప్రతీ కేంద్రంలో ఆహ్లాదకరంగా, ఆరోగ్య వంతమైన వాతావర ణాన్ని నెలకొల్పా లన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ అడపా ఉదయభాస్కర్ జిల్లా మేనేజర్ పౌరసర ఫరాల శాఖ బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ కిశోర్

270 కేజీల గంజాయి స్వాధీనం ఒకరు అరెస్ట్

ప్రజాశక్తి-రాజానగరం

ఏజెన్సీ ప్రాంతం నుండి 270 కేజీలు గంజాయి తరలిస్తుండగా బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ రూ.13 లక్షల 50 వేలు ఉంటుందన్నారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి డి.నరసింహ కిషోర్ బుధవారం వివరాలు వెల్లడించారు. గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో రాజానగరం మండలం దివాన్ చెరువు జాతీయ రహదారి జీరో పాయింట్ సమీపంలో తనిఖీలు చేపట్టగా 270 కేజీల గంజాయి ఒక కంటైనర్ లారీలో ఉన్నట్లు గుర్తించారు. గంజాయి, లారీ సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసి విచారించారు. నర్సీపట్నం ఏజెన్సీ ప్రాంతం నుండి హర్యానాకు గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. గంజాయి సుమారు రూ.13 లక్షల 50 వేలు, కంటైనర్ లారీ రూ.30 లక్షలు ఉంటుందని చెప్పారు. బొమ్మూరు సిఐ వి.కాశీ విశ్వనాథం పోలీసు సిబ్బందిని ఎస్పి అభినందించారు.

3 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని శృంగవరం గ్రామానికి చెందిన కర్ర సత్తిబాబు అక్రమంగా నిల్వ చేసిన 3 టన్నుల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు మంగళవారం రాత్రి సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎంఎస్ఒ జిఆర్‌కెవి.ప్రసాద్ బుధవారం తెలిపారు.

దాడికి పాల్పడిన ముగ్గురి అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

దాడికి పాల్పడిన ముగ్గురిని సర్పవరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 1న పెంకేవారి కాలనీ, పాత గైగోలుపాడు ప్రాంతంలోని వైన్ షాప్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో సర్పవరం ఎస్ఐ శ్రీనివాస్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ ఘటనకు కారకులైన పాలిక రమేష్, దాసరి రాజు, గంజా దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లో నష్టం రావడంతో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. రామన్నపాలెం గ్రామానికి చెందిన సూరిబాబు ఒక షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈజీమణి సంపాదించాలనే సంకల్పంతో సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్ ఆడటం మొదలుపెట్టాడు. ఇటీవల తన. ఎకరం భూమిని అమ్మిన ఒక కోటి 50 లక్షలు సొమ్ము ఇంటిలో ఉంచి బెట్టింగ్ యాప్ ఆడటం మొదలు పెట్టాడు. బెట్టింగ్ యాప్‌లో అధిక సొమ్ముల కోసం ఆశించడం కారణంగా బెట్టింగ్ యాప్‌లో సొమ్ములు కోల్పోయిన వ్యక్తి పురుగులు మందు సేవించాడు. అతనిని కుటుంబీకులు కాకినాడ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తుంది. పురుగులు మందు సేవించిన వ్యక్తికి వివాహమై ఒక అమ్మాయి ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కొత్తలంక గ్రామానికి చెందిన ఒక మహిళ మంగళవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తలంక గ్రామానికి చెందిన పసుపులేటి కృష్ణవేణి (45) మంగళవారం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని, బంధువులు తెలిసిన వాళ్ళ ఇల్లు వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని ఆమె కుమారుడు వీర హరి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు. మహిళకు భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్‌హెచ్ఒ జి.భైరవ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఆమె ఆచూకీ తెలిస్తే ఈ నెంబర్లకు ఈ క్రింది సెల్ నంబర్లకు తెలియజేయాలని 919849918933, 9177547754 తెలిపారు.

విపత్తులపై మండల స్థాయి అధికారుల శిక్షణ

ప్రజాశక్తి - సీతానగరం

విపత్తు ప్రమాద తగ్గింపుపై మండల స్థాయి అధికారులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, సహాయక చర్యలు, పునరావాసం, విపత్తుల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించే చర్యలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా వరదలు, అగ్ని ప్రమాదాలు, మరియు ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ఈ శిక్షణ తమకు విపత్తుల సమయంలో సమర్థవంతంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. తహశీల్దారు శ్రీనివాస్ మాట్లాడుతూ మండల స్థాయిలో సమన్వయంతో పని చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సహాయం అందించగలమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ భారతి మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు విపత్తు నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రజల ప్రాణాలను మరియు ఆస్తులను కాపాడగలగాలని అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం సీతానగరం మండలంలోని విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పొన్న వాహనంపై విహరిస్తున్న వెంకటేశ్వర స్వామి వారు

పొన్న వాహనంపై ఊరేగిన 'వెంకన్న'

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం స్వామివారు పొన్నవాహనంపై యాత్రికులకు దర్శనమిచ్చారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి మేలుకొలుపు, ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు.ఆలయ ప్రాంగణమంతా యాత్రికులతో కిక్కిరిసిపోయింది. రాత్రి 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పొన్న వాహనం గ్రామోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధిక యాత్రికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు యాత్రికులు తిలకించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. భారీ స్థాయిలో ప్రసాదం వితరణ అన్నదానం నిర్వహించారు..



క్యాంపెనింగ్ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

ఉచిత విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి ఉచిత విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని హైస్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ నాగిరెడ్డి రాము పిలుపునిచ్చారు. చెముడులంక ఎస్‌టిఎస్ఎన్ఎం జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల రోల్ పెంచేందుకు క్యాంపెనింగ్ హెచ్ఎం ఆర్.శివరామ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించి, క్లస్టర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ముందుగా క్యాంపెనింగ్ పోస్టర్ను, కరపత్రాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ పెద్దలు నాగిరెడ్డి వెంకటరత్నం, నాగిరెడ్డి సత్యానందం, హైస్కూల్ అనువంశిక దాత తిర్నాతి వెంకటేశ్వరరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం చొప్పెల్లలో విద్యార్థులను గుర్తించేందుకు ఇంటింటికీ తిరిగి క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా ఎఎల్ఎస్ఇ కోఆర్డినేటర్ కె.రమేష్ బాబు, మండల విద్యాశాఖ అధికారులు బి.అప్పాజీ, పి.సుబ్బరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి రాంబాబు, ఉపాధ్యాయులు ఎం.రాజగోపాల్ , డి.సత్తిరాజు, చక్రవర్తి, సిఆర్‌పి పి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధి ఉద్యోగులను సత్కరిస్తున్న ఎంపిడిఒ రాజ్ కుమార్ తదితరులు

చేసిన సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

.ప్రంష ఉద్యోగి తన విధి నిర్వహణలో అంకిత భావంతో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్ కుమార్ అన్నారు. ఉపాధి ఎపిఒ గా పనిచేస్తున్న వి.రాజా మణి, అల్లవరం మండలం ఉపాధి ఎపిఒగా టిఎఎం.దేవి పార్వతీ, అంబాజీపేట మండలం టిఎగా సిఒలు వి. నాగేంద్రబాబు, ఐ. పోలవరం సిఒ గా జి.రవీంద్రబాబు అల్లవరం సిఒగా బదిలీపై వెళ్లారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధి ఇన్ ఛార్జ్ ఎపిఒ ఎం.వీరబాబు అధ్యక్షతన ఉపాధి సిబ్బంది వీడ్కోలు సభ నిర్వహించారు.ఉపాధి పనులలో మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు ఎపిఒ రాజామణి ఉపాధి సిబ్బంది కృషి చేశారని పలువురు కొనియాడారు. బదిలీపై వెళ్లిన ఎపిఒ రాజామణి, టిఎ దేవి పార్వతి, సిఒ లు నాగేంద్రబాబు, రవీంద్రబాబులను ఎంపిడిఒ రాజ్ కుమార్, కార్యాలయ ఎఒ ఎంఎల్ఎన్ మూర్తి తదితరులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పెట్టా నాగేశ్వరరావు, డి.బాల బాలాజీ, ఉపాధి టిఎలు కె. బాలరాజు, పి.కుమార్ దాసు, సిఒ లు జి.కుమారస్వామి, శివప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ లు కాశి శ్రీరామ్, అయితా బత్తుల శ్రీనివాసరావు, చేటకాయల బాలయోగి, ముళ్ళ ధనలక్ష్మి కుమారి, కడిమి అరుణ కుమారి, బడుగు దేవానందం, బొంతు చిట్టిబాబు, పులుసు గంటి సోమేశ్వర రావు, పిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలికి ఉద్యోగ నియామక పత్రం అందిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

బాధితురాలికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం

హామీని నిలబెట్టుకున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి - పి.గన్నవరం

బాధిత కుటుంబానికి పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఊడిమూడి వద్ద గత జూలై నెల వచ్చిన వరదల్లో జరిగిన బోటు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఎంఎల్ఎ స్వయంగా పరామర్శించారు. ప్రభుత్వ స్థాయిలో ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎంఎల్ఎ అప్పుడు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తు భద్రత కల్పించాలనే దృక్పథంతో బుధవారం బాధితురాలు చదలవాడ కళ్యాణికి ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించి హామీని నిలబెట్టుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణను అభినందించారు.



వైద్యశిబిరంలో డాక్టర్లతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

జర్నలిస్ట్ సంఘాల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కొత్తపేట

ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి ప్రముఖ పాత్ర పోషించే జర్నలిస్టులు సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రశంసించారు. కొత్తపేట ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు సుమారుగా 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కొత్తపేట ఆర్‌డిఒపి.శ్రీకర్ వైద్యులను దుశ్శాలువా మెమెంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పాలూరి జయప్రకాశ్ నారాయణ, డిఎస్‌పి సుంకర మురళీమోహన్, సర్పంచ్ భూసి జయలక్ష్మి భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకష్ణ, ముత్యాల బాబ్జి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు నంబూరి వీర వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో మొక్కజొన్న పంట ప్రయోగం

ప్రజాశక్తి-తాళ్లపూడి

వివిధ రకాల పంటలు పండిస్తున్న రైతులు పంట సమయంలో అధికారుల సూచనలు తీసుకునే సాగు చేస్తే ఆశాజనక దిగుబడిలతోపాటు అధిక లాభాలు పొందవచ్చని మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేగేశ్వరపురంలో రైతు ఎలకల కనకం పండిస్తున్న మొక్కజొన్న పంట పొలంలో బుధవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఎకరానికి సరాసరి మొక్కజొన్న 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లుగా గుర్తించినట్టు ఎఎస్ఒ తెలిపారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడుతూ తాళ్లపూడి మండలంలో మొత్తం 48 వరి పంట, 8 మొక్కజొన్న పంట, నాలుగు పొగాకు పంట కోత ప్రయోగాలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 20 శాతం పంటకోత ప్రయోగాలు పూర్తి చేసినట్టు తెలిపారు. కోత ప్రయోగాలు చేయాలనుకున్న పంటలకు సంబంధించిన రైతులు వేసవిని దష్టిలో పెట్టుకునే ఉదయం 11 గంటల లోపు పంట ప్రయోగాలు పూర్తి చేయించుకోవాలని ఆ సమయానికి అధికారులు కూడా హాజరుకావాలని అన్నారు. ఈ పంట కోత ప్రయోగంలో రైతులు సుధాకర్, వ్యవసాయ సహాయకులు పోశమ్మ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని ప్రక్కిలంక గ్రామ దేవత మావుళ్లమ్మ ఆలయ అభివృద్ధి కోసం భీమవరం గ్రామానికి చెందిన బి.కృష్ణారెడ్డి దంపతులు రూ.50 వేల విరాళం అందజేశారని అభివృద్ధి కమిటీ సభ్యులు మల్లిబాబు తెలిపారు. గ్రామానికి చెందిన ముంగండ వీర రాఘవ ద్వారా ఈ అభివృద్ధి నిధులు దాత అందజేశారని మల్లిబాబు తెలిపారు.

క్రికెట్‌లో పినపళ్ల ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ టీమ్ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

నెల రోజులుగా జిల్లా స్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు 'డీమ్స్ 2౩2025 పేరిట వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని పినపళ్ల ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె.ధర్మాజీ క్రికెట్లో ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును, షీల్డ్ ను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ట్రోఫీని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ధర్మాజీ లేకరులతో బుధవారం మాట్లాడుతూ క్రికెట్లో వివిధ నియోజకవర్గాల వారీగా జరిగిన పోటీల్లో కొత్తపేట నియోజకవర్గ టీము విజేతగా నిలిచిందన్నారు. ధర్మాజీ కొత్తపేట టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. ధర్మాజీని పంచాయతీరాజ్ ఇఇ రాజ్ కుమార్, డిఇ సూర్యనారాయణ, ఎఇ వీరభద్రరావు, గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపిటిసి సభ్యుడు పెద్దిరెడ్డి పట్టాభి, కార్యదర్శి ఎస్. వీర్రాజు అభినందించిన వారిలో ఉన్నారు.

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

వక్కలంకలో గ్రామ కంఠం కు చెందిన సర్వే నెంబరు 3/1లో 3 ఎకరాల చెరువు రజకులకు కేటాయించింది. ఈ స్థలములో అక్రమ నిర్మాణం నిలిపివేసి, రజకులకు చెందిన కొబ్బరి చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేకూర్చాలంటూ రజక సంఘం బుధవారం ఎంపిడిఒ కు వినతి పత్రం సమర్పించారు. ఫిర్యాదు చేసిన వారిలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లపల్లి దర్మారావు, మండల రజక అధ్యక్షులు నేదునూరి కళ్యాణ్,వెంకట రమణ, ముక్కామల ముత్యాలు, శామంతికుర్తి ఈశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఒలింపియాడ్‌లో సివి.రామన్ విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి - అమలాపురం

ఒలింపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకుల సాధించిన సర్ సివి రామన్ విద్యార్థులకు పథకాలు సర్టిఫికెట్స్ అందజేసినట్లు సర్ సివి రామన్ డైరెక్టర్ వేణుగోపాలరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కోబోయే ఐఐటి పరీక్షల్లో అత్యంత సులువుగా విజయం సాధించేలా ఫౌండేషన్ కోర్స్ అత్యుత్తమ ఆధునిక.రామన్ పాఠశాల ఎప్పుడు ముందుంటుందని నిరూపించడంలో మా విద్యార్థులు సాధించిన ఫలితాలే నిదర్శనమని అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కె.పెద్దిరాజు విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఔషధాల క్రయవిక్రయాలపై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం బుధవారం స్థానిక ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆదిత్య హాస్పిటల్ ప్రాంగణంలో, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు పాలూరి బోసుబాబు సమక్షంలో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం రూరల్ ఔషధ తనిఖీ అధికారి పి.కళ్యాణి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఔషధాల క్రయ విక్రయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఔషధ విక్రయాల్లో షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎన్ఆర్ఎక్స్ మందుల విక్రయ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటిని భద్రపరిచే విధానము, వాటికి అవసరమగు పుస్తకాలు నిర్వహించు పద్ధతి, వీటిని అతిక్రమిస్తే వచ్చే నష్టాలు, శిక్షలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి జగదీష్ అధిక సంఖ్యలో కెమిస్టులు హాజరు అయ్యారు.

భూముల రీసర్వేపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-తాళ్లపూడి

గ్రామాల్లో భూముల రీ సర్వే జరుగుతున్న సమయంలో రైతులు ప్రజలు పాస్ పుస్తకాలు, భూమి పత్రాలు, ఆధార్ కార్డు వంటి అవసరమైన సమాచారం దగ్గర ఉంచుకుని అధికారులకు సహకరించాలని మండల ఇన్‌ఛార్జి తహశీల్దారు భారతి సూచించారు. మండలంలోని గజ్జరం గ్రామంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు అధ్యక్షతన భూముల రీ సర్వేపై ప్రజలకు రైతులకు అవగాహన కల్పిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి గజ్జరం రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వే చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డిఎస్ఎల్ఒ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతులకు ఎదురైన సమస్యలను, అనుమానాలను నివృత్తి చేస్తామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీ సర్వేకి చెందిన అధికారి డిఐ వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సిసి రోడ్లకు ఎంఎల్ఎ బత్తుల శంకుస్థాపన

ప్రజాశక్తి - కోరుకొండ

మండలంలోని శ్రీరంగపట్నం నుండి మునగాల వరకూ రూ.కోటి 80 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, కోటి నుంచి కోటికేశవరం వరకూ రూ.2.40 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ బుధవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బలరామకృష్ణ మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఉపాధి హామీ పథకంలో రోడ్లు నిర్మాణం చేపడతున్నామన్నారు. దశాబ్దాలుగా సరైన రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాలకు రహదారులను శాశ్వతంగా నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, పెందుర్తి అభిరామ్, అడపా వీరబాబు, మింగి లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సరిపల్లిలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం



శిక్షణ తీసుకుంటున్న మహిళలు

ఆల్ ఇండియా ఒఎన్‌జిసి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజమహేంద్రవరం అసెట్ ఆర్థిక సహాయంతో సరిపల్లి తామరచెరువులో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గెడ్డం స్వరూప రాణి అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని అసోసియేషన్ ఛైర్మన్ కొమ్ము సత్యనారాయణ ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రంలో 30 మంది మహిళలకు టైలరింగ్ కేంద్రంలో ఉచితంగా శిక్షణ ఇస్తారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు, అసోసియేషన్ కార్యదర్శి రవీంద్ర న్వనవత్, సిఇఒ సభ్యులు పిఎస్ రాజ్ కుమార్, స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ నెల్లి బెంరాయ్, గ్రామ పెద్దలు కాశి శ్రీనివాసరావు, పొలమూరి బాబులు, గెడ్డం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గట్టి సోదరులకు ఎంఎల్‌సి వీర్రాజు పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల మృతి చెందిన గట్టి సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులను ఎంఎల్‌సి సోము వీర్రాజు బుధవారం పరామర్శించారు. సత్యనారాయణ మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో గల అనుబంధాన్ని గుర్తు గుర్తుచేసుకున్నారు. సత్యనారాయణ మూర్తి కుమారులు సుబ్బారావు, నరసయ్యను ఓదార్చి ప్రగాఢసానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఆకుల శ్రీధర్, బొరుసు సుబ్రహ్మణ్యం, గారపాటి తాతబ్బాయి, గుర్రాల రామ్మోహన రావు, మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.